పెన్ పవర్
తెలంగాణ రౌండప్
బుధవారం | 4 జూన్ 2025 | పేజీలు 8

# వారంలోపు పోసిన మట్టిని తీయకుంటే కేసులే.. కాంట్రాక్టర్‌కు హైడ్రా కమిషనర్ స్ట్రాంగ్ వార్నింగ్




హైదరాబాద్ పెన్ పవర్: హైడ్రా పేరు చెప్పి మూసీ పరీవాహకంలో మట్టి పోస్తున్న కాంట్రాక్టర్ కు కమీషనర్ రంగనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లో మూసీ పరివాహకంలో పోసిన మట్టిని తీయాలని ఆదేశించారు. వారం తర్వాత మూసీలో పోసిన మట్టిని తొలగించకపోతే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని రంగనాథ్ హెచ్చరించారు. అంబర్పేట్ బతుకమ్మ కుంట పూడిక తీత మట్టిని మూసారాంబాగ్ ప్రాంతంలోని మూసీలో పోస్తున్నాడు ఓ కాంట్రాక్టర్. దీనిపై స్థానికులు ప్రశ్నించగా

-2 లో



బాలానగర్ డిసిపి కార్యాలయంలో పత్రికా సమావేశం..



ఎస్ఓటి పోలీసులకు పట్టుబడిన డ్రగ్స్..

## ఆంధ్రప్రదేశ్ 'టు' హైదరాబాద్...

# డ్రగ్స్ సరఫరా

## డ్రగ్స్ దందాలో ఓ కానిస్టేబుల్..! షాక్ తిన్న పోలీసులు..!

- బాలానగర్ డి.సి.పి కార్యాలయంలో.. మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి పత్రికా సమావేశం..
- రూ.2 కోట్లు విలువైన డ్రగ్స్ తరలిస్తున్న 5 గురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠా..
- కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఓటి పోలీసులు అరెస్ట్..
- నిందితుల నుండి 840 గ్రాముల కొకేన్ ఎఫిడ్రిన్, సెల్‌ఫోన్‌లు స్వాధీనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 3:** ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 గురు డ్రగ్స్ విక్రయదారుల అంతర్రాష్ట్ర ముఠాను బాలానగర్ ఎస్ఓటి పోలీసులు ఆరెస్ట్ చేశారు. బాలానగర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ నుంచి హైదరాబాద్‌కు కోట్ల రూపాయల్లో డ్రగ్స్ సరఫరా విక్రయాలు జరుగుతున్నాయని అన్నారు.. ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు..! ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా అద్దంకి నుంచి హైదరాబాద్‌కు రూ.2 కోట్లు విలువైన డ్రగ్స్ తరలించి, విక్రయిస్తుండగా విశ్వాసనీయ సమాచారంతో బాలానగర్ ఎస్ఓటి పోలీసులకు నిందితులు పట్టుబడినట్టు పేర్కొన్నారు.. ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు వారి వద్ద నుంచి రూ. 2 కోట్ల విలువైన 840 గ్రాముల కొకైన్, ఎఫిడ్రిన్, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు..

### కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలో డ్రగ్స్ విక్రయిస్తుంటే అరెస్ట్..

డ్రగ్స్‌ను ఏపీ నుంచి హైదరాబాదుకు తరలించి విక్రయించాలని నిర్ణయించిన నిందితులు. 840 గ్రాముల కొకైన్, ఎఫిడ్రిన్ బాపట్ల జిల్లా అద్దంకి నుంచి కూకట్‌పల్లికి తరలించారు.. అల్విన్ కాలనీలోని ఓ హొటల్ దగ్గర డ్రగ్స్ విక్రయించడానికి నిందితులు ప్లాన్ చేశారు. సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద రూ.2 కోట్ల విలువ చేసే కొకైన్, ఎఫిడ్రిన్ ఉన్నట్లు గుర్తించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ డ్రగ్స్ గ్యాంగ్ లీడర్ అయిన కానిస్టేబుల్ గుణశేఖర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. త్వరలోనే అతన్ని అరెస్ట్ చేస్తామని చెప్పారు..

### డ్రగ్స్ దందాలో కానిస్టేబుల్ పరారీలో..

ఈ డ్రగ్స్ దందాను నడిపిస్తున్నది ఓ కానిస్టేబుల్ అని తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు.. ప్రస్తుతం కానిస్టేబుల్ పరారీలో ఉన్నాడని డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్‌లో తెలిపారు.. డ్రగ్స్ దందా నడిపిస్తున్న కానిస్టేబుల్ గుణశేఖర్ ఆంధ్రప్రదేశ్ తిరుపతికి చెందిన కానిస్టేబుల్‌గా తెలిపారు.. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలానికి చెందిన కాంట్రాక్టర్ దొంతిరెడ్డి, హరిబాబు రెడ్డి, తిరుపతి రూరల్ ప్రాంతానికి చెందిన పున్నం సురేంద్ర, అద్దంకి చెందిన ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకురాలు చేగుడు మెర్సీ మార్గరెట్ మహిళ, దేవరాజు ఏసుబాబు, షేక్ మస్తాన్ వలీలతో కానిస్టేబుల్ గుణశేఖర్ కలిసి ఓ గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. ఎప్పటిలాగే కొందరు వ్యక్తుల ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేశాడు..

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోం ది. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సంద ర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.

-2 లో

# అత్యంత పారదర్శకంగా 'భూభారతి'



హైదరాబాద్ పెన్ పవర్: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన

-2 లో

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్


- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్ (ఇర్వింగ్)లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు.

డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ రమేశ్ ప్రేమ్ కుమార్, ఎన్ఆర్ఐ భారాస అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేశ్, ఎన్ఆర్ఐ భారాస గ్లోబల్ కన్వీనర్ బిగాల మహేశ్, నేతలు ఎల్.రమణ, తాతా మధు, గ్యాదరి బాలమల్లు, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్‌రెడ్డి, కోరుకంటి చందర్, నోముల భగత్, బానోతు చంద్రావతి, గండ్ర జ్యోతి, దామోదర్, జాన్సన్ నాయక్, అమరేందర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్, యుగంధర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అభిలాష్ రంగినేని, సోమ ఉపేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరవింద్‌రావు తక్కెళ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే మార్కెట్లకు పునాది...

**హైదరాబాద్ పెన్ పవర్:**మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకోనున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు




మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు, వారు అడిగిన వాటికి అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..**

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత, చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో

ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సెక్రెటరీ, హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు, కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి'

- మొదటి పేజీ తరువాయి

కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

## వారంలోపు పోసిన మట్టిని తీయకుంటే కేసులే.. కాంట్రాక్టర్‌కు హైడ్రా కమిషనర్ స్ట్రాంగ్ వార్నింగ్

- మొదటి పేజీ తరువాయి

హైడ్రానే మట్టి మూసి లో పోసుకోమందని ల్యాండ్ ఓనర్, కాంట్రాక్టర్ బుకాయిస్తూ వస్తున్నారు. మంగళవారం (జూన్ 3) బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్. కుంట లోకి వర్షం నీరు చేరే ఇన్ లెట్.. చెరువు నిండితే నీరు బయటకు వెళ్లే ఔట్లెట్లను పరిశీలించారు. బతుకమ్మ కుంట పక్కన సాగే మురుగు, వరద కాలువ డైవర్షన్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు వార్నింగ్ ఇచ్చారు హైడ్రా కమిషనర్.

## ఎమ్మెల్యే కబ్జాలు చేస్తున్నాడు

**హైదరాబాద్ పెన్ పవర్:**చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తన ఆస్తులను కబ్జా చేస్తున్నాడని బాధితుడు రావి మురళి మోహన్ ఆరోపించాడు. బాధితుడు మాట్లాడుతూ మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరుల అరాచకాలు అన్ని ఇన్ని కావు. చిలకలూరిపేటలో టీడీపీ పార్టీ నేతలు రౌడీలు గా వ్యవహరిస్తున్నారు. అక్రమంగా మా బిల్డింగ్స్ ను పుల్లారావు అతని అనుచరులు కబ్జాలు చేస్తున్నారు. చిలకలూరిపేటలో సాయి కార్తీక్ సిటీ సెంటర్ టీడీపీ పార్టీ నేతలు ఆక్రమించుకున్నారని అన్నాడు.

కమర్షియల్ కాంప్లెక్స్ పై కన్నేసి దానిని రౌడీలు పెట్టి పుల్లారావు కబ్జా చేసాడు. కాంప్లెక్స్ ను ఆగస్టు5, 2024న పుల్లారావు అనుచరులు కబ్జా చేసాడు. ఈ కాంప్లెక్స్ లో రెండు థియేటర్లు, రెండు ఫంక్షన్ హాల్స్, కింద వ్యాపార సముదాయాలు ఉన్నాయి. 60కోట్ల ఆస్తిపై కన్నేసి పుల్లారావు అనుచరులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నాడు.

చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మాకు న్యాయం జరగలేదు. దింతో జాతీయ మానవ హక్కుల కమిషన్ ను సైతం ఆశ్రయించాము. అదే విధంగా హైకోర్టు ను సైతం ఆశ్రయించాము. కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిన కూడా లోకల్ పోలీస్ వాళ్ళు అమలు చెయ్యడం లేదని అన్నాడు. ఆంధ్రప్రదేశ్ లో నా బిల్డింగ్ దగ్గరికి వెళ్తే నాపై నా కుటుంబ సభ్యుల పై అక్రమ కేసులు పెడుతున్నారు. నన్ను నా కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరిస్తున్నారు. నేను టీడీపీ లో నే ఉన్నాను. అమెరికా లో ఉద్యోగం చేసుకుంటూ బ్రతుకుతున్న. అమెరికా లో ఉద్యోగం చేసి మా ఊరిలో కొనుగోలు చేసిన ఆస్తులను కబ్జా చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఇదే విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు కు లోకేష్ కు ఫిర్యాదు చేశాను. లోకల్ ఇన్స్పెక్టర్, పుల్లారావు బినామీ లు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. బ్యాంకు లోన్లు పెట్టి బిల్డింగ్ కట్టాను. నేను ఇప్పుడు ఎలా బ్రతకాలని వాపోయాడు.

# అనిల్ అంబానీకి ఎదురుదెబ్బ.. ఆ కంపెనీ దివాలాకు ఆదేశాలు.. ఇన్వెస్టర్స్ పరిస్థితి?

హైదరాబాద్ పెన్ పవర్: దాదాపు రెండు దశాబ్దాల తర్వాత తిరిగి తన వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లేందుకు అనిల్ అంబానీ చేస్తున్న ప్రయత్నాలు గత కొన్ని నెలలుగా ఫలిస్తున్న సంగతి తెలిసిందే. తన అనేక వ్యాపారాలకు ఉన్న రుణాలను తిరిగి చెల్లించటంతో పాటు కొన్ని సంస్థలను రుణ రహితంగా కూడా మార్చాడు. అయినప్పటికీ ప్రస్తుతం ఆయన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే.. నేడు అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్ ఫ్రా కంపెనీల షేర్లు 5 శాతం క్షీణతను నమోదు చేశాయి. సోమవారం రెండు కంపెనీల షేర్లు తమ సరికొత్త 52 వారాల గరిష్ఠాలను తాకినప్పటికీ ప్రస్తుత పరిస్థితులతో నష్టాలను చూస్తున్నాయి. అయితే దీనికి కారణం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ ఇచ్చిన ఆదేశమే కారణంగా తెలుస్తోంది. ఎన్సీఎల్టీ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్ ఫ్రా దివాలాకు అంగీకారం తెలపటంతో పరిస్థితి తారుమారైంది. IDBI ట్రస్టీషిప్ సర్వీసెస్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్ పై తాజా తీర్పు వెలువడింది. ఈ కేసులో ట్రిబ్యునల్ తెహ్సీన్ ఫాతిమా ఖత్రిని తాత్కాలిక రిజల్యూషన్ ప్రొఫెషనల్ గా నియమించింది. దీనిపై స్పందించిన కంపెనీ ఎన్సీఎల్టీ చర్యలు రిలయన్స్ ఇన్ ఫ్రా లేదా దాని అనుబంధ సంస్థలపై ఎలాంటి ప్రభావం చూపబోదని తన స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ లో వెల్లడించింది. రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో ఇంధన కొనుగోలు ఒప్పందం కింద టారిఫ్ క్లెయిమ్ కోసం ధుర్సర్ సోలార్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.92కోట్ల 68 లక్షలను పూర్తిగా చెల్లించినట్లు తెలిపింది. కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించడానికి సంబంధించి మే 30, 2025 నాటి %చీజూ% ముంబై ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని, దీనిపై నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ ముందు అప్పీల్ చేస్తామని రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రకటించింది.




# హైదరాబాద్ లో ఏపీ డ్రగ్స్ ముఠా అరెస్ట్? .. నిందితుల్లో తిరుపతి కానిస్టేబుల్? గుణశేఖర్?



హైదరాబాద్ పెన్ పవర్: నగరంలో డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతుంది. ఏపీ నుంచి తీసుకొచ్చి హైదరాబాద్ లో విక్రయిస్తున్న ఓ ముఠాను హైదరాబాద్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరు ఏపీ చెందిన పోలీస్ కానిస్టేబుల్ కూడా ఉన్నాడు. కూకట్ పల్లిలో డ్రగ్స్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం అందుకున్న స్పెషల్ ఆపరేషన్స్ టీం పోలీసులు దాడి చేశారు. వివేకానందనగర్ లో ఏపీలోని తిరుపతికి చెందిన ఒక కానిస్టేబుల్, బాపట్ల జిల్లా అద్దంకి నుంచి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి రూ.2 కోట్ల విలువైన డ్రగ్స్ తీసుకొస్తుండగా ఆరుగురు ముఠా సభ్యులను %ూూ% పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 2 కోట్ల విలువైన .. 840 గ్రాముల కొకైన్ తో పాటు ఇతర మాదక ద్రవ్యాలు, రూ, 50 వేలు , ఐదు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అద్దంకి నుంచి వచ్చిన ఈ డ్రగ్స్ ముఠా.. కొంతకాలంగా కూకట్?పల్లి వివేకానందనగర్ పరిసరప్రాంతాల్లో డ్రగ్స్‌ను విక్రయిస్తుందని తెలుస్తోంది. కొంత కాలంగా ఈ ప్రాంతంపై నిఘా ఉంచిన పోలీసులు డ్రగ్స్ ముఠా నిర్వహిస్తున్న ఇల్లీగల్ బిజినెస్ ను గుర్తించి వల వేసి పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుల్లో తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్(40).... తిరుపతి రూరల్ ప్రాంతానికి చెందిన నిరుద్యోగి ఉన్నం సురేంద్ర(31).... బాపట్ల జిల్లా కర్ల పాలెం మండలానికి చెందిన కాంట్రాక్టర్ దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి (38).... అద్దంకి మండలానికి చెందిన ఫాస్ట్ ఫియాడ్ నిర్వాహకురాలు చెగుడు మెర్సీ మార్గరేట్(34)..... షేక్ మస్తాన్వలీ(40).... దేవరాజు యేసుబాబు(29) ఉన్నారు. ఈ సంఘటనలతో మరోసారి హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ వ్యాప్తి భయానక స్థాయికి చేరిందని స్పష్టమవుతోంది. ఎస్ఓటీ, టీఎస్ నాబ్ బృందాలు డ్రగ్స్ ముఠాలపై కఠినంగా నజర్ పెట్టాయి. యువతను డ్రగ్స్ నుంచి దూరం ఉంచే చర్యలు అవసరమన్నది స్పష్టమవుతోంది.

## అఖిల్ వివాహానికి రండి

హైదరాబాద్ పెన్ పవర్: అక్కినేని ఇంట పెళ్లి పనులు ఘనంగా సాగుతున్నాయి. ఏఎన్నార్ మనవడు, కింగ్ నాగార్జున రెండో కుమారుడు అఖిల్ వివాహ సందడి ప్రారంభమైంది. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులకు స్వయంగా నాగార్జున వెళ్లి పెళ్లి కార్డులు అందజేస్తున్నారు. తాజాగా.. ఏపీ సీఎం చంద్రబాబుకు నాగార్జున వెళ్లి స్వయంగా వివాహ పత్రిక అందజేశారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎంను కలిసిన ఆయన తన చిన్న కుమారుడు అఖిల్ వివాహానికి హాజరు కావాల్సిందిగా చంద్రబాబును కోరారు. ఈ మేరకు వివాహ పత్రికను అందించారు. కాసేపు ఇరువురూ ముచ్చటించారు. అంతకు ముందే నాగార్జున, అమల దంపతులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అఖిల్ వివాహానికి ఆహ్వానం అందజేశారు. తప్పకుండా వివాహానికి రావాలని కోరారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ఈ నెల 6న అఖిల్, జైనాబ్‌ల వివాహం జరగనుంది. రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు తమ కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య వేడుక ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. జైనాబ్.. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రావ్‌జీ కుమార్తె. గతేడాది నవంబరులో వీరి నిశ్చితార్థం జరిగింది.

# మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ప్లేట్ మీల్స్ లక్ష కాదు.. రూ.8 వేలే: మంత్రి జూపల్లి



హైదరాబాద్ పెన్ పవర్: మిస్ వరల్డ్ ఈవెంట్ నిర్వహణపై తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని అన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. మిస్ వరల్డ్ పోటీదారులకు లక్ష రూపాయలకు ప్లేట్ మీల్స్ భోజనం పెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు..వాళ్లకు పెట్టిన భోజనం ప్లేట్ మీల్స్ రూ. 8 వేలేనని జూపల్లి వివరణ ఇచ్చారు. మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా నిర్వహించామన్నారు. ప్రతిష్ఠాత్మక ఈవెంట్ ను నిర్వహించడం ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. పోటీదారులు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని చెప్పారు.అలాగే మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ని ఇబ్బందిపెట్టినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని చెప్పారు మంత్రి జూపల్లి. ఆమె విమర్శలను ఖండించారు. ఒకవేళ ఇబ్బంది పెడితే ఈవెంట్ ముగిసే వరకూ ఎవరూ ఉండరని అన్నారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ తమ ఆతిథ్యాన్ని మెచ్చి ఈవెంట్ పూర్తయ్యేవరకు సంతృప్తికరంగా ఉన్నారని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు చూసి మురిసిపోయారని తెలిపారు.

# పరీక్షల్లో ఫెయిల్ కావడంతో రాజమహేంద్రవరంలో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ పెన్ పవర్: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని జీఐఈటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థిని పరుచూరి ప్రగతి (19) 2025 జూన్ 3న హాస్టల్ గదిలో బట్టలకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జీఐఈటీ ఇంజినీరింగ్ కళాశాలలో B.Tech విద్యార్థిని పరుచూరి ప్రగతి (19) హాస్టల్ గదిలో బట్టలకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.నెల్లూరు జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని ప్రగతి ఇటీవల జరిగిన సెమిస్టర్ పరీక్షల్లో ఏడు సబ్జెక్టుల్లో నాలుగు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెంది చివరకు హాస్టల్ గదిలో శవమై కనిపించింది.సంఘటనా స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న సూసైడ్ నోట్ లో డిప్రెషన్ తో బాధపడుతున్నానని, తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలని ఆమె తల్లిదండ్రులను కోరింది. పరీక్షల్లో విద్యార్థిని ఫెయిల్ కావడంతోనే ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని రాజానగరం ఇన్స్పెక్టర్ ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు.ఆమె మృతికి ఇటీవల జరిగిన సెమిస్టర్ పరీక్షా ఫలితాలతో సంబంధం ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఏడు సబ్జెక్టుల్లో నాలుగు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర ఒత్తిడికి గురై ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని ఇన్స్పెక్టర్ ప్రసన్న వీరయ్య తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె మృతికి గల కచ్చితమైన పరిస్థితులను తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన కళాశాలలో, సమాజంలో ప్రకంపనలు సృష్టించింది. విద్యాపరమైన ఒత్తిళ్లతో పోరాడుతున్న విద్యార్థులకు మానసిక ఆరోగ్య మద్దతు, కౌన్సెలింగ్ అవసరాన్ని ఎత్తిచూపింది.

# మీకేంటి సారీ చెప్పేది.. నేనే నా సినిమాలు రిలీజ్ చేయను : కమలహాసన్






**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటకలో 'థగ్ లైఫ్' విడుదల వాయిదా పడింది. ప్రస్తుతానికి కన్నడలో 'థగ్ లైఫ్' సినిమాను విడుదల చేసేది లేదని కమల్ హాసన్ తరపు కౌన్సిల్ కర్ణాటక హైకోర్టుకు స్పష్టం చేసింది. కన్నడ భాషపై తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునేది లేదని కమల్ నిర్మొహమాటంగా తేల్చి చెప్పారు. కోర్టు చెప్పినా డోంట్ కేర్ అన్నట్లు తన వ్యాఖ్యలనే సమర్థించుకున్నారు. తమిళం నుంచే కన్నడ భాష పుట్టిందన్న తన వ్యాఖ్యలపై వెనక్కి తగ్గకపోగా.. "అంతా నా ఇష్టం" అనే రీతిలో కోర్టుకు బదులిచ్చారు. ఈ క్రమంలోనే తన కొత్త సినిమా 'థగ్ లైఫ్' విడుదలపై వస్తున్న బెదిరింపులను కూడా లెక్క చేయటం లేదు. కమలహాసన్ కొత్త సినిమా 'థగ్ లైఫ్' జూన్ 5న విడుదల కాబోతున్న సమయంలో.. కర్నాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్నింగ్ ఇచ్చింది. "సారీ చెప్పు.. క్షమాపణ చెబితే వదిలేస్తాం" అంటూ ప్రకటించింది. దీనికి ఏ మాత్రం వెనక్కి తగ్గని కమలహాసన్.. సారీ చెప్పేది లేదు.. మీకేంటి సారీ చెప్పేది అంటూ.. అసలు తన కొత్త సినిమా థగ్ లైఫ్ ను.. తానే కన్నడంలో విడుదల చేయటం లేదని ప్రకటించి.. షాక్ ఇచ్చారు. 'తమిళం నుంచి కన్నడ భాష పుట్టింది'అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. కర్ణాటక రక్షణ వేదికతో పాటు కర్ణాటకలోని పలు ప్రజా సంఘాలు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. మే 30లోగా క్షమాపణలు చెప్పకపోతే సినిమాను బహిష్కరిస్తామని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ హెచ్చరించింది. డెడ్‌లైన్ ముగిసినా కమల్ క్షమాపణలు చెప్పకపోవడంతో 'థగ్‌లైఫ్'చిత్రాన్ని కర్ణాటకలో బ్యాన్ చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో

కమల్ హాసన్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. కర్ణాటక హైకోర్టు కమల్ తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని స్పష్టం చేసింది. క్షమాపణ చెప్పడానికి నిరాకరించిన కమల్ హాసన్ తన 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయడం లేదని ప్రకటించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చెప్పింది ఒకటి, చేసింది మరొకటి.. రహస్య పత్రాలు లీక్..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ పాలుపోసి పెంచుతున్న ఉగ్రవాదుల స్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఏకకాలంలో పీవోకేతో పాటు పాక్ లోని ఇతర ప్రాంతాల్లో ఉన్న ఉగ్ర శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేపట్టారు. అయితే ఇక్కడ భారత ప్రభుత్వం, ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ లోని కొన్ని విషయాలను బయటకు చెప్పకుండా దాచి ఉంచినట్లు తాజాగా వెల్లడైంది. పాకిస్థాన్ భూభాగంలో జరిగిన దాడులకు మీడియా ముందు వెల్లడించిన దానికి చాలా తేడా ఉన్నట్లు తేలింది.

వివరాల్లోకి వెళితే పాక్ కి గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయించిన మోదీ సర్కార్ భారత ప్రజలతో పాటు ప్రపంచానికి చెప్పిన దాని కంటే ఎక్కువ నష్టాన్ని పాకిస్థానుకు తన దాడులతో కలిగించినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. భారత్ చేపట్టిన దాడులపై పాకిస్థాన్ ప్రభుత్వ అధికారులు తయారు చేసిన డాక్యుమెంట్లలో భారత్ మీడియా ముందు ప్రకటించని దాడులకు సంబంధించిన మ్యాప్స్ చిత్రాలు కూడా ఉన్నాయి. మ్నొత్తానికి ఇండియా పాక్ లోని 28 ప్రాంతాలపై దాడులు చేసినట్లు పాక్ రహస్య పత్రాల్లో పొందుపరచబడింది. అయితే అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారత్ బయటకు వెల్లడించకుండా పాక్ లోని మరో 8 ప్రాంతాలపై కూడా దాడులు చేపట్టిందని తేలింది. పాకిస్థాన్ దీనికి సంబంధించి తయారు చేసిన రహస్య పత్రాల్లో పెషావర్, ఝాంగ్, హైదరాబాద్ (సింధ్), గుజరాత్, గుజ్రాన్‌వాలా, బహావల్‌నగర్, అటాక్, చోర్ ప్రాంతాలపై కూడా భారత్ దాడులు చేపట్టినట్లు ఉంది. ఆ నగరాల్లో ఎక్కడెక్కడ ఇండియా దాడులు చేసిందో దానికి సంబంధించిన మ్యాప్స్ కూడా రహస్య పత్రాల్లో చేర్చబడ్డాయి. కావాలనే భారత ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో చేపట్టిన దాడులకు సంబంధించిన వివరాలను బయటకు ప్రకటించకుండా దాచి ఉంచినట్లు తెలుస్తోంది. అయితే భారత్ ఎంత స్థాయిలో డ్యామేజ్ చేసిందనే విషయాన్ని తనతంట తానుగా పాక్ బయటపెడుతుందనే ఉద్దేశంతోనే ఇండియా ఇలా కొంత సమాచారాన్ని బయటపెట్టకుండా ఉండి ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గతంలో మాదిరిగా పాక్ తనకు భారత దాడిలో ఎలాంటి నష్టం జరగలేదని బుకాయించకుండా ఉండేలా ఇది చేస్తుందని వారు అంటున్నారు.

భారత్ పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ ఇండియాలోని అనేక బోర్డర్ నగరాల్లోని సాధారణ పౌరుల నివాసాలతో పాటు ఆర్మీకి చెందిన స్థావరాలపై చేసిన డ్రోన్ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టిన సంగతి తెలిసిందే. అలాగే మే 7న బహవల్పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా సౌకర్యం వంటి ఉగ్రవాద కేంద్రాలు. ముజఫరాబాద్, కోట్లి, రావలకోట్, చక్స్వారీ, భీంబర్, నీలం వ్యాలీ, జీలం, చక్వాల్ వంటి తొమ్మిది ప్రదేశాలపై ఏకకాలంలో మిసైళ్లతో భారత ఆర్మీ ఉగ్రవాదులపై నిప్పుల వర్షం కురిపించింది.

## ఉద్యోగుల ఊచకోత కొనసాగిస్తున్న మైక్రోసాఫ్ట్.. ఈసారి ఎంతమందంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ వ్యాప్తంగా ఐటీ పరిశ్రమలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు పరిస్థితులను మరింతగా దిగజారుస్తున్నాయి. ఈ క్రమంలో యూఎస్ టెక్ దిగ్గజ సంస్థలు నిర్థాక్షణ్యంగా తమ తొలగింపులను కొనసాగిస్తూనే ఉన్నాయి. 2025 ప్రారంభం నుంచి వరుస లేఆఫ్స్ ప్రకటిస్తూనే ఉన్న మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా మరింత మంది ఉద్యోగులను ఇంటికి పంపేస్తోంది. వివరాల్లోకి వెళితే మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా తన ఉద్యోగుల్లో 3 శాతం మందిని ఇళ్లకు పంపేసిన టెక్ దిగ్గజం తాజాగా మరో రౌండ్ ఉద్యోగుల తొలగింపులకు ప్రణాళికను సిద్ధం చేసిందని వెల్లడైంది. ఈ క్రమంలో వాషింగ్టన్ స్టేట్ ఉపాధి భద్రత విభాగానికి ఇచ్చిన సమాచారం ప్రకారం 305 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఈసారి అమెరికాలోని రెడ్ మాండ్ ఆఫీసులోని ఉద్యోగులు ఎఫెక్ట్ అయ్యారు. దీంతో ఇటీవలి వారాల్లో కంపెనీ తొలగించిన ఉద్యోగుల సంఖ్య దాదాపు 2వేల 300కి చేరుకుంది. తాజా తొలగింపులు గతంలోని 6వేల మందిని ఇంటికి పంపినదానితో సంబంధం లేనిదిగా తెలుస్తోంది. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కంపెనీ ఈ తొలగింపులను పాల్పడిందని తెలుస్తోంది. అయితే కంపెనీ తొలగింపులకు ఏఐ వినియోగం కారణమని నేరుగా ఒప్పుకోనప్పటికీ.. తమ కస్టమర్లకు మెరుగైన సేవలను టెక్నాలజీ ద్వారా అందించాలని నిర్ణయించినట్లు చెబుతోంది. అయితే మనుషులను మాత్రం ముఖ్యమైన, అర్థవంతమైన పనులకు మాత్రమే వినియోగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. ప్రస్తుత తొలగింపుల కారణంగా ఏఏ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ప్రభావితం అయ్యారనే విషయాన్ని మాత్రం టెక్ దిగ్గజం వెల్లడించలేదు. ఇతర టెక్ సంస్థలతో తన పోటీని కొనసాగించటానికి వీలుగా ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీ ఉద్యోగుల తొలగింపులకు పాల్పడుతోందని వెల్లడైంది.

## గంజాయి మత్తులో మహిళలను కొట్టిన యువకులు


**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ మధ్య కాలంలో జనాలు ఏంతింటున్నారో.. ఏమో తెలియదు కాని... చిన్నదానికి పెద్దదానికి నానా రచ్చ చేస్తున్నారు. ఇక దానికి గంజాయి మత్తు ఎక్కిందంటే చాలు.. వారు ఏం చేస్తున్నారో వారికే అర్ధంకాని పరిస్థితిలో నేటి యువత చిత్తవుతుంది. సరిగ్గా ఇప్పుడు అలాంటి ఘటనే కుత్బుల్లాపూర్? లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...దుండిగల్? పోలీస్? స్టేషన్? పరిధిలో కొందరు యవకులు హల్? చల్? చేశారు. నివాసాల మధ్య.. డబుల్ బెడ్? రూం ఇళ్ల మధ్యలో 22 వ బ్లాక్? దగ్గర గంజాయి మత్తులో కొందరు యువకులు వీరంగం సృష్టించారు. గంజాయి మత్తులో వారు ఏం చేస్తున్నారో తెలియని స్థితిలో అక్కడున్న మహిళలపై చేయి చేసుకున్నారు. అంతే కాకుండా బూతులు తిట్టుకుంటూ... అసభ్యకరంగా ప్రవర్తిస్తూ.. ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ స్థానికులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తున్నారు. రక్తం వచ్చేలా కొట్టుకుంటూ.. జనాలను బెంబేలెత్తిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అత్తాపూర్ లో హిట్ రన్ కేసు.. ఒకరికి తీవ్ర గాయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ మధ్య ర్యాష్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు తీస్తున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. హైదరాబాద్ మహానగరంలో ఇలాంటి ఘటనలు నిత్యం ఏదో ఒక చోట జరుగుతేనే ఉన్నాయి. లేటెస్ట్ గా జూన్ 3న ఉదయం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసు నమోదయ్యింది. రాజేందర్ నగర్ నుంచి ఆరంఘర్ వెళ్లే దారిలో పిల్లర్ నెంబర్ 250 హెచ్ఎఫ్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు అతడిపి స్థానిక హాస్పిటల్ కి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.వాహనం ఎవరిది.. మద్యం మత్తులో డ్రైవింగ్ చేశారా? లేదా అనే కోణం పోలీసులు ఆరాదీస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారాంగా వాహనాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై,జనావాసాల్లో నెమ్మదిగా వెళ్లాలని వాహనదారులు సూచిస్తున్నారు పోలీసులు.

## ప్రయాణికులకు శుభవార్త.. హైదరాబాద్ నుంచి విదేశాలకు పెరుగుతున్న డైరెక్ట్ ఫ్లైట్స్..



**హైదరాబాద్ పెన్ పవర్::** ప్రస్తుతం హైదరాబాద్ నగరం ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన నగరాలకు ధీటుగా విస్తరిస్తోంది. ప్రపంచ పెట్టుబడులకు సైతం మ్నెదటి ఎంపికగా మారిపోయిన హైదరాబాద్ ఐటీ నుంచి డేటా వరకు అనేక టెక్ పెట్టుబడుకులకు ప్రపంచ రాజధానిగా మారిపోయింది. దీంతో నిరంతరం విదేశాల నుంచి బిజినెస్ ట్రిప్స్ కోసం వస్తున్న వ్యక్తుల సంఖ్య పెరుగుతున్న వేళ విమాన ప్రయాణ సేవల విస్తరణకు మెగా ప్లాన్ జరుగుతోంది. హైదరాబాదులోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నేరుగా జపాన్ లోని కిటాక్యుషు మధ్య ప్రత్యక్ష విమాన
కనెక్టివిటీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మేయర్ కజుహిసా టకేచి నేతృత్వంలోని కిటాక్యుషు ప్రతినిధి బృందం సోమవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. దీనికి తోడు పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ వంటి రంగాల్లో సహకారానికి కిటాక్యుషుతో తెలంగాణ ప్రభుత్వం కీలక ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం స్థిరమైన అభివృద్ధి బాటలో ముందుకు సాగుతూ వినూత్న ప్రాజెక్టులను చేపడుతోందని ఇందుకోసం కొత్త ప్రపంచ స్థాయి భాగస్వాములతో చేతులుకలుపుతోందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# అహ్మదాబాద్‌లో భారీ వర్షం.. ఫ్యాన్స్‌లో టెన్షన్.. మ్యాచ్‌ను డిస్టర్బ్ చేస్తుందా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్-2025 ఫైనల్ దంగల్ కు రెండు జట్లు సిద్ధమయ్యాయి. ఫ్యాన్స్ చీమల బారులు తీరినట్లుగా అహ్మదాబాద్ స్టేడియం వైపు వెళ్తున్నారు. స్టేడియం చుట్టూ ఫ్యాన్స్ కోలాహలం మొదలైంది. అంతా బాగానే ఉంది.. కానీ ఫైనల్ వేళ ఫ్యాన్స్.. టీమ్స్ లలో ఉన్న ఒకే ఒక్క డౌట్ వర్షం గురించి. ఫైనల్ రోజు (జూన్ 3) సాయత్రం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే రిపోర్ట్ ఇచ్చింది.




అనుకున్నట్లుగానే అహ్మదాబాద్ లో వర్షం కురుస్తోంది. నరేంద్ర మోదీ స్టేడియం ఉన్న పరిసరాల్లో భారీ వర్షం కురుస్తోంది. గంట గంటకు వర్షం అన్నట్లుగా మధ్యలో కాస్త గ్యాప్ ఇచ్చి వర్షం కురుస్తుండటం ఫ్యాన్స్ ని ఆందోళనకు గురి చేస్తోంది. మంగళవారం (జూన్ 3) సాయంత్రం 4 గంటల 10 నిమిషాలకు అహ్మదాబాద్ లో వర్షం పడింది. ఆ తర్వాత కాసేపటికి వాన తగ్గటంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఎప్పట్లాగే మళ్లీ స్టేడియంలో ఎంజాయ్ చేయడం ప్రారంభించారు. అంతలోనే మళ్లీ 5 గంటలకు మరో సారి వాన ప్రారంభం అవ్వటంతో గొడుగుల కింద తలదాచుకున్నారు.

వర్షం గ్యాప్ ఇచ్చి వస్తుండటంతో ఫ్యాన్స్ లో ఆందోళన మొదలైంది. అయితే ప్రస్తుతం మళ్లీ వర్షం ఆగిపోయింది. వాతావరణ కేంద్రం ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం సాయంత్రం 6 గంటల వరకు వర్షం వచ్చే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. ఆ తర్వాత వెదర్ క్లియర్ అయ్యే ఛాన్స్ ఉందని రిపోర్ట్ లో తెలిపింది. దీంతో మ్యాచ్ కు అంతరాయం కలగదులే అనే ధీమాలో ఉన్నారు క్రికెట్ ఫ్యాన్స్.

ఇక ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేసే సమయం రాత్రి 7 గంటలు. ఈ సమయానికి వర్షం పడే ఛాన్స్ 5 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత నాలుగు గంటల వరకు.. అంటే రాత్రి 11 గంటల మధ్య వరకు 2 శాతం మాత్రమే వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రిపోర్ట్ స్పష్టం చేస్తుంది.సో.. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరిగే అహ్మదాబాద్ లో మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశం అయితే లేదు. జస్ట్ 5 శాతం మాత్రమే అవకాశం ఉంది. సో.. మ్యాచ్ జరుగుతుంది.. హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు అంటుంది వెదర్ రిపోర్ట్.

లాస్ట్ బట్ నాట్ లీస్ట్.. వర్షం రాకడ చెప్పటం కష్టమనే సామెత కూడా ఉంది. ఏ నిమిషానికి వాతావరణం ఎలా మారుతుందో కూడా ఊహించలేం. జూన్ 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఉన్న వెదర్ రిపోర్ట్ మాత్రమే ఇది.. రాత్రికి ఏమైనా జరగొచ్చు. వర్షా రాకూడదనే కోరుకుందాం.

## పాక్ జైలు నుంచి 200 మంది ఖైదీలు పరార్.. దర్జాగా రోడ్లపై విహారం..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల ఇండియా చేసిన ఆపరేషన్ సిందూర్ దాడుల్లో తీవ్ర పరాభవం పొందిన పాక్.. అంతర్గతంగా కూడా సెక్యూరిటీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని తెలుస్తోంది. తాజాగా పాకిస్థాన్ జైలు నుంచి 200 మందికి పైగా ఖైదీలు తప్పించుకు పోవటం ప్రపంచ వ్యాప్తంగా ఆ దేశాన్ని నవ్వులపాటు చేస్తోంది.వివరాల్లోకి వెళితే.. కరాచీలోని హైసెక్యూరిటీ కలిగిన మలిర్ జైలు నుంచి సోమవారం రాత్రి సమయంలో 200 మంది ఖైదీలు ఒకేసారి ఎస్కేప్ అయ్యారు. అయితే నగరం సమీపంలో భూకంపం వచ్చిన సమయంలో ఇది జరిగింది. పాక్ అధికారుల సమాచారం ప్రకారం ఈ సమయంలో 216 మంది తప్పించుకోగా.. తొక్కిసలాటలో ఒక ఖైదీ మరణించాడు. పైగా చాలా మంది ఆ సమయంలో పాక్ పోలీసులు జరిపిన కాల్పుల్లో గాయాలపాలయ్యారని వెల్లడైంది. అలాగే జైలు గార్డుతో పాటు అక్కడి అధికారులు ముగ్గురు గాయపడ్డారు. దీంతో ఖరాచీని హైఅలర్ట్ చేశారు అక్కడి అధికారులు.వాస్తవానికి నగరంలో భూ ప్రకంపనలు రావటంతో అధికారులు జైలులోని ఖైదీలను ముందస్తు జాగ్రత్తలో భాగంగా వారి బ్యారెక్స్ నుంచి ఒక ఖాళీ ప్రదేశానికి పంపించారు. ఆ సమయంలో ఒకే చోట దాదాపు 700 నుంచి వెయ్యి మంది ఖైదీలు మెయిన్ గేటు సమీపంలోకి వచ్చి చేరారు. ఆ సమయంలో దాదాపు 100 మంది కరుడుగట్టిన నేరస్తులు జైలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించటంతో పాటు గేట్లు తెరవాలని అక్కడి సిబ్బందిపై దాడి చేశారు. అలాగే పహారాలో ఉన్న జైలు అధికారుల వద్ద నుంచి తుపాకులు లాక్కొని కాల్పులు జరిపారు. దీంతో సెక్యూరిటీ బ్రీచ్ ఏర్పడింది.

ఈ ఘటనలో నేరస్తులు దర్జాగా జైలు మెయిన్ డోరు నుంచే తప్పించుకున్నట్లు తేలింది. ఇలాంటి అత్యవసర సమయాల్లో ఎలా వ్యవహరించాలనే ప్లానింగ్, దానికి తగిన ఏర్పాట్లు లేకపోవటమే నేరస్తులు తప్పించుకోవటానికి కారణంగా ఉందని వెల్లడైంది. దీనికి సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో తెగవైరల్ అవుతున్నాయి. సదరు వీడియోల్లో తాము 28 ఏళ్ల నుంచి జైలులో ఉన్నామంటూ ఖరాచీ రోడ్లపై అరస్తున్న నేరస్తులకు సంబంధించిన చిత్రాలు కనిపించా యి. ప్రస్తుతం వీరిని తిరిగి పట్టుకునేందుకు సెర్చ్ కొనసాగుతుండగా ఇప్పటికే 75 మంది వరకు దొరికారని అక్కడి మీడియా కథనాల ప్రకారం తెలుస్తోంది. దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తును స్టార్ట్ చేశారు. ఎవరి నిర్లక్ష్యం వల్ల ఇది జరిగిందో కనుక్కునే పనిలో పాక్ ప్రభుత్వం ఉంది. జైలు నుంచి భారీగా ఖైదీలు తప్పించుకోవటంతో పాక్ పోలీసులు, స్పెషల్ సెక్యూరిటీ యూనిట్, ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్ రంగంలోకి దిగి జైలులో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చారు. అయితే పోలీసులకు తిరిగి చిక్కిన ఖైదీని ప్రశ్నించగా భూకంపం వచ్చిందని పరిగెత్తాలని అక్కడి వారు అరవటంతో తాము కూడా భయపడి పారిపోయినట్లు పేర్కొన్నాడు.

# నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

# గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతికు ఘన సన్మానం

**హైదరాబాద్ పెన్ పవర్:**తుగ్గలి మండల పరిధిలోని కొత్తపల్లి గుడిసెలకు చెందిన టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటపతి ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించడంతో మంగళవారం విజయవాడ నగరంలో జరిగిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సులో పి.వెంకటపతి ను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ శ్రీ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సు జరిగింది.ఈ సదస్సులో రాష్ట్ర గిరిజన సలహామండలి సభ్యులు పి.వెంకటపతి మాట్లాడుతూ రాష్ట్రంలోనే గిరిజనల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు.గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి గిరిజనులకు అందుతున్న సంక్షేమ పథకాలు అన్నిటిని రద్దుచేసి గిరిజనులకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు.అయితే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వెన్నుపోటు అంటూ ఆందోళన కార్యక్రమాలకి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.అంతేకాక రాష్ట్రంలో రెండవ గిరిజన మండలంగా ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన తుగ్గలి మండలంలోని అన్ని గిరిజన గ్రామాలకు తారు రోడ్లు వేయించిన ఘనత కేఈ కుటుంబానికి దక్కిందన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ,ఆ ప్రాంత ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల నుండి మన్నలు పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం, శివుడి గొప్పతనంపై ఎలాన్ మస్క్ తండ్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- **తొలిసారి భారత్ వచ్చిన టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ తండ్రి ఎరాల్ మస్క్**
- **భారతదేశ ఎదుగుదల, ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసలు**
- **ప్రపంచమంతా శివుడిని అనుసరిస్తే బాగుంటుందని వ్యాఖ్య**




**హైదరాబాద్ పెన్ పవర్:**టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తండ్రి ఎరాల్ మస్క్ తన తొలి భారత పర్యటనలో దేశం సాధిస్తున్న ప్రగతి, ఇక్కడి ప్రాచీన ఆధ్యాత్మిక వారసత్వంపై ప్రగాఢమైన ఆరాధన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమను కొనియాడుతూ, భారత్ ఇప్పటికే ఒక ప్రపంచ శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు.

మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచ వేదికపై భారత్ ఎదుగుదలను ఎరాల్ మస్క్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. దీన్ని ఇతరులు గుర్తించినా, గుర్తించకపోయినా ఇది ఇప్పటికే ఒక ప్రపంచ శక్తి" అని ఆయన అన్నారు. ఇతరుల వలే దూకుడుగా కాకుండా, నిశ్శబ్దంగా ప్రపంచానికి భారత్ తన వంతు సహకారం అందిస్తోందని ఆయన ప్రశంసించారు. దేశం యొక్క నిశ్శబ్ద విశ్వాసం, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న దాని పలుకుబడిని ఆయన కొనియాడారు. సనాతన ధర్మం, భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలపై తనకు పెరుగుతున్న ఆసక్తి గురించి కూడా ఎరాల్ మస్క్ వివరంగా మాట్లాడారు. "ప్రపంచమంతా శివుడిని అనుసరిస్తే అంతా బాగుంటుందని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ మతాన్ని "ప్రాచీనమైనది" గాను, "లోతైనది" గాను ఆయన అభివర్ణించారు.

ఈ పర్యటనలో అయోధ్యలోని రామమందిరాన్ని సందర్శించి, ఆశీస్సులు పొందాలని, భారతదేశ ఆధ్యాత్మిక లోతులను ప్రత్యక్షంగా అనుభవించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. హిందూ తత్వశాస్త్రం సమ్మిళితమైన, శాంతియుత ప్రపంచ దృష్టికోణాన్ని అందిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. "ఆధునిక ప్రపంచం నేర్చుకోగల విలువలు ఇక్కడ ఉన్నాయి" అని చెబుతూ, భారతదేశ నాగరిక వైభవాన్ని, ఆధ్యాత్మిక దృఢత్వాన్ని ఆయన ప్రశంసించారు.

### ప్రధాని మోదీపై ప్రశంసలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎరాల్ మస్క్ ప్రశంసల వర్షం కురిపించారు. "ప్రస్తుతం ప్రపంచంలోని అత్యుత్తమ నాయకుల్లో మోదీ ఒకరు" అని కితాబిచ్చారు. ఆర్థిక ప్రగతిని దౌత్య నైపుణ్యంతో సమతుల్యం చేయగల ప్రధాని మోదీ సామర్థ్యాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆయన ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో, స్పష్టంగా మాట్లాడటం చూడటానికి ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది" అని ఎరాల్ మస్క్ అన్నారు.

### పహల్గామ్ దాడిపై విచారం

ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై స్పందిస్తూ, ఆ ప్రాంతంలోని అస్థిరతపై ఎరాల్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది హృదయ విదారకం. సామాన్యులు ఇబ్బందులు పడకూడదు" అని ఆయన అన్నారు. ఏ పక్షం వహించకుండా, పరిణతి చెందిన చర్చలు, శాంతియుత పరిష్కారం అవసరమని ఆయన నొక్కిచెప్పారు. "ఇక చాలు. ఇరు దేశాలు ఓ పరిష్కారం కనుగొనాలి" అని ఆయన సూచించారు.

# శర్మిష్ఠకు కోర్టులో దక్కని ఊరట: వాక్‌స్వాతంత్ర్యంపై కలకత్తా హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమ బెంగాల్ న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీకి కలకత్తా హైకోర్టులో ఊరట లభించలేదు. మధ్యంతర బెయిల్ కోసం ఆమె పెట్టుకున్న అభ్యర్థనను న్యాయస్థానం మంగళవారం తిరస్కరించింది. ఈ సందర్భంగా, 'ఆపరేషన్ సిందూర్' విషయంలో సినీ ప్రముఖుల వైఖరిపై శర్మిష్ఠ చేసిన వ్యాఖ్యలను కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. వాక్ స్వాతంత్ర్యం పేరిట ఇతరుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని స్పష్టం చేసింది. "వాక్ స్వాతంత్ర్యం అనేది సంపూర్ణమైనది కాదు. ఈ హక్కును అడ్డం పెట్టుకుని మతపరమైన వ్యాఖ్యలతో ఇతరుల మనోభావాలను గాయపరిచేందుకు వీల్లేదు" అని హైకోర్టు హితవు పలికింది. "శర్మిష్ఠకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. అందులో ఆమె ఒక వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యానించారు. వాక్ స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరికీ ఉంటుంది, కానీ దాని అర్థం ఇతరులను బాధపెట్టేలా మాట్లాడమని కాదు. మన దేశం ఎంతో వైవిధ్యభరితమైనది. అనేక




కులాలు, మతాల ప్రజలు ఇక్కడ కలిసి జీవిస్తున్నారు. అలాంటప్పుడు మనం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. శర్మిష్ఠకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించిన కోర్టు, ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మే 14న శర్మిష్ఠ సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్ట్ చేశారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన మారణహోమం అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై కొందరు బాలీవుడ్ ప్రముఖులు మౌనంగా ఉండటాన్ని ఆమె ఆ వీడియోలో ప్రశ్నించారు. ఈ పోస్ట్ తీవ్ర వివాదాస్పదం కావడంతో, ఆమె తన పోస్టులు, రీల్స్‌ను తొలగించి క్షమాపణలు కూడా తెలిపారు. అయినప్పటికీ, పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

## ఆల్ టైమ్ రికార్డ్... హైదరాబాద్‌లో రూ.1 లక్ష దాటిన బంగారం ధర




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ. 1,00,110 కి చేరింది. ఇది బంగారం ధరల చరిత్రలోనే అత్యధికమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,015 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి పసిడి ధర కొత్త శిఖరాలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం, డాలర్‌తో రూపాయి మారకం విలువలో చోటుచేసుకుంటున్న హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరఫరా-డిమాండ్ మధ్య ఉన్న వ్యత్యాసం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితులు వంటి అంశాలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కారణంగా బంగారం కొనుగోళ్లు పెరిగాయి. అంతేకాకుండా, చాలామంది బంగారాన్ని దీర్ఘకాలిక సురక్షితమైన పెట్టుబడిగా భావించడం కూడా అధిక కొనుగోళ్లకు కారణమైంది.

# రోజుకు ఒక గుడ్డు తినండి అని ఎందుకు చెబుతారో తెలుసా?

- జాతీయ గుడ్డు దినోత్సవంబీ పోషకాల గనిగా గుడ్డుకు గుర్తింపు
- గుడ్డులోని ప్రోటీన్లు, విటమిన్లు ఆరోగ్యానికి ఎంతో మేలు
- కొలెస్ట్రాల్‌పై ఉన్న అపోహలు వాస్తవం కాదంటున్న నిపుణులు
- ప్రపంచవ్యాప్తంగా వివిధ వంటకాల్లో గుడ్డుదే కీలక పాత్ర
- ఆరోగ్య సంరక్షణతో పాటు సౌందర్య పోషణలోనూ గుడ్డు వినియోగం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి సంవత్సరం జూన్ 3న జరుపుకునే జాతీయ గుడ్డు దినోత్సవం వచ్చేసింది. సామాన్యుల ఆహారంలో అత్యంత కీలకమైన, పోషకాల గని అయిన గుడ్డు గొప్పతనాన్ని, దాని ఆరోగ్య ప్రయోజనాలను గుర్తుచేసుకోవడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అల్పాహారం నుండి అనేక రకాల వంటకాల వరకు గుడ్డు పోషించే పాత్ర అమోఘం. తక్కువ ధరకే లభించే సంపూర్ణ ఆహారంగా గుడ్డు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.

**పోషకాల నిధి గుడ్డు**

గుడ్డును 'న్యూట్రిషన్ పవర్‌హౌస్' అని పిలవడంలో ఆశ్చర్యం లేదు. ఒక పెద్ద గుడ్డులో సుమారు 6-7 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్ లభిస్తుంది. శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ బి12, విటమిన్ డి, విటమిన్ ఎ, మెదడు ఆరోగ్యానికి కీలకమైన కోలిన్ వంటి పోషకాలు గుడ్డులో పుష్కలంగా ఉంటాయి. కేలరీలు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి, కీటో, పాలియో వంటి డైట్ ప్రణాళికలు



పాటించేవారికి గుడ్డు ఒక అద్భుతమైన ఎంపిక.

గతంలో గుడ్డులోని కొలెస్ట్రాల్ గురించి అనేక అపోహలు ఉండేవి. అయితే, ఇటీవలి అధ్యయనాలు చాలా వరకు ఈ అపోహలను తోసిపుచ్చాయి. చాలా మంది వ్యక్తులలో ఆహారం ద్వారా లభించే కొలెస్ట్రాల్, రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదని తేలింది. నిజానికి, గుడ్లు శరీరానికి మేలు చేసే హెచ్‌డిఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలను పెంచడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యత**

గుడ్డు కేవలం ఏదో ఒక ప్రాంతానికో, దేశానికో పరిమితమైన ఆహారం కాదు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంస్కృతిలోనూ గుడ్డు ఏదో ఒక రూపంలో భాగమైపోయింది. భారతదేశంలో ఉదయం పూట తినే అండా బుర్జీ, అన్నంతో తినే గుడ్డు కూరల నుండి జపాన్‌లో ప్రసిద్ధి చెందిన టమాగోయాకి (తీపి రోల్డ్ ఆమ్లెట్), రామెన్‌పై ఉంచే ఉడికించిన గుడ్డు వరకు, మెక్సికోలో ప్రసిద్ధి చెందిన హ్యూవోస్ రాంచెరోస్, ఫ్రాన్స్‌లోని రుచికరమైన క్విచెస్, అమెరికాలో ఇష్టంగా తినే స్క్రాంబుల్డ్ ఎగ్స్ వరకు గుడ్డు తన వైవిధ్యాన్ని చాటుకుంటుంది. ప్రతి ఇంటి వంటగదిలోనూ గుడ్డు సులభంగా ఇమిడిపోయి, రకరకాల వంటకాలకు రుచిని, పోషకాలను అందిస్తుంది.

**ఆసక్తికరమైన నిజాలు - అపోహలు**

ఒక కోడి సంవత్సరానికి సుమారు 250-300 గుడ్లు పెడుతుంది.

తెల్ల గుడ్లు, గోధుమ రంగు గుడ్ల మధ్య పోషక విలువల్లో పెద్ద తేడా ఉండదు. కోడి జాతిని బట్టి గుడ్డు రంగు మారుతుంది.

సాధారణంగా ఒక వ్యక్తి సంవత్సరానికి సగటున 280 గుడ్లు తింటాడని అంచనా.

గుండె ఆరోగ్యానికి గుడ్లు మంచివి కాదనేది ఒక అపోహ మాత్రమే. ఆరోగ్యవంతమైన వ్యక్తులు మితంగా గుడ్లు తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం పెరగదని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. పచ్చి గుడ్ల కంటే ఉడికించిన గుడ్లలోని ప్రోటీన్ శరీరానికి తేలికగా అందుబాటులో ఉంటుంది. కేవలం తెల్లసొన మాత్రమే తినడం కంటే, పచ్చసొనతో కలిపి మొత్తం గుడ్డును తినడం వల్ల కోలిన్, లుటిన్, కొవ్వులో కరిగే విటమిన్లు వంటి మరిన్ని పోషకాలు లభిస్తాయి. వైద్యుల సలహా మేరకు తప్ప, పచ్చసొనను తీసివేయాల్సిన అవసరం లేదు. నేటి ఆధునిక కాలంలో చియా విత్తనాలు, స్పిరులినా, మచ్చా వంటి అనేక సూపర్ ఫుడ్స్ అందుబాటులోకి వస్తున్నప్పటికీ, గుడ్డు తన స్థానాన్ని పదిలంగా కాపాడుకుంటోంది. అందుబాటు ధరలో లభించడం, సులభంగా వంటకాల్లో ఉపయోగించుకోగలగడం, అపారమైన పోషక విలువలు కలిగి ఉండటం, అన్నింటికీ మించి అద్భుతమైన రుచిని అందించడం గుడ్డు ప్రత్యేకత. కాబట్టి, ఈ జాతీయ గుడ్డు దినోత్సవాన, ఈ అల్పాహార దిగ్గజం యొక్క ప్రయోజనాలను గుర్తుచేసుకుంటూ, ఇష్టమైన రీతిలో గుడ్డును ఆస్వాదిద్దాం.

# మలక్‌పేటలో రోడ్డుపై మురుగు కష్టాలకు అసలు కారణం అదే: జలమండలి ఎండీ

- మలక్‌పేటలో మురుగు పొంగడానికి నిజాం కాలం నాటి పైప్‌లైనే కారణమన్న ఎండీ
- జలమండలి ఎండీ అశోక్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిస్థితి సమీక్ష
- వర్షపునీటి, మురుగునీటి లైన్లను వేరుగా నిర్మించాలని అధికారులకు సూచన
- సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధ్యయనం చేయాలని ఆదేశం
- మ్యాన్‌హోల్‌లో వ్యర్థాలు వేసిన హోటల్‌పై రూ.10,000 ఫైన్, సీజ్ హెచ్చరిక




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని మలక్‌పేట ప్రధాన రహదారిపై తరచూ మురుగునీరు పొంగిపొర్లి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతున్న ఘటనకు నిజాం కాలం నాటి పురాతన మురుగునీటి పైపులైన్ శిథిలావస్థకు చేరడమే ప్రధాన కారణమని జలమండలి అధికారులు నిర్ధారించారు. ఈ సమస్యపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) అశోక్ రెడ్డి స్వయంగా అధికారుల బృందంతో కలిసి మలక్‌పేట ప్రాంతంలో పర్యటించారు. ప్రస్తుతం ఉన్న మురుగునీటి పైపులైన్ల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

జీహెచ్‌ఎంసీ, జలమండలి సిబ్బంది ఇప్పటికే సమన్వయంతో మరమ్మతు పనులు చేపడుతుండగా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని ఎండీ అశోక్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వర్షపునీటి పారుదల డ్రైన్లను, మురుగునీటి లైన్లను వేర్వేరుగా నిర్మించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సరైన అవుట్‌లెట్ వ్యవస్థ లేకపోవడం వల్లే వర్షం కురిసిన ప్రతిసారీ మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, పాత మురుగునీటి లైన్లను గుర్తించి, వాటిని సరిగ్గా అనుసంధానించాలని ఆయన సూచించారు. సమస్యకు తక్షణ ఉపశమనం కల్పించడంతో పాటు, భవిష్యత్తులో శాశ్వత ఇబ్బందులు తలెత్తకుండా సమగ్రమైన అధ్యయనం చేయాలని అశోక్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ పరిధిలోని నాలాలు, జలమండలి మురుగునీటి లైన్లు కలిసే కీలక పాయింట్లను గుర్తించాలని కూడా ఆయన ఆదేశించారు. పర్యటన సందర్భంగా, సమీపంలోని ఓ హోటల్ యాజమాన్యం వంటశాల వ్యర్థాలను నేరుగా మ్యాన్‌హోల్‌లోకి వదులుతున్న విషయాన్ని గుర్తించిన ఎండీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మ్యాన్‌హోల్స్ తెరిపించి, బాధ్యులైన హోటల్ యజమానికి రూ. 10,000 జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, వారం రోజుల్లోగా సిల్ట్ ఛాంబర్‌ను నిర్మించుకోవాలని, లేనిపక్షంలో హోటల్‌ను సీజ్ చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ చర్య ద్వారా పరిసరాల పరిశుభ్రతను కాపాడటంలో నిర్లక్ష్యం వహించేవారికి కఠిన సందేశం పంపినట్లయింది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 23 వినతులు.



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 23 వినతులు వచ్చాయని కమిషనర్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా నలుగురు తమ సమస్యలు తెలుపగా, 19 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. బక్రీద్ కు ఈద్గా మైదానంలో ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ ఎస్.కి.బాబు కోరారు. కాగా ఎస్.ఎల్.వి.నగర్ నందు అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, 6,7 వార్డుల్లో మెప్మా సంఘాలు జరిపేందుకు గదులు కేటాయించాలని, కె.బి.లే ఔట్ నందు ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని, యు డి ఎస్ ఓవర్ ఫ్లో అరికట్టాలని, టిడిఆర్ ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి 80 అడుగుల రోడ్డులో రోడ్డుపై వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద రోడ్డుపై వాహనాలు ఆపుతున్నారని, ఉప్పంగి హరిజనవాడలో ఆక్రమణలు అరికట్టాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## దీక్షిత కుటుంబానికి వైకాపా ఆర్థిక సహాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** చాగలమర్రి మండలం, తోడెండ్లపల్లె గ్రామానికి చెందిన దీక్షిత అనే 4 సంవత్సరాల వయసు గల పాపను, మైలవరం మండలం మొరగుడి గ్రామానికి చెందిన రహమతుల్లా అనే కిరాతకుడు మానసికంగా, లైంగికంగా చిత్రహింసలు పెట్టి చంపేసి ముళ్ళపొదల్లో పడి వేయడం చాలా బాధాకరమని వైకాపా నేతలు అన్నారు.

చనిపోయిన దిక్షిత కుటుంబానికి ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యుడు గంగుల బ్రిజేంద్రారెడ్డి 2 లక్షల రూపాయలు చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాష, నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, , శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, రు, వైఎస్ఆర్సీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి, చాగలమర్రి ఎంపిపి వీరభద్రుడు, షేక్ బాబూలాల్ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299 అర్జీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -158, పంచాయతీ రాజ్ -23, వాటర్ రిసోర్సెస్ -2, పోలీస్ శాఖ - 15, సాంఘిక సంక్షేమ శాఖ-1, రూరల్ పావర్టీ -13, రూరల్ డెవలప్మెంట్ -2, సివిల్ సప్లై - 15, విద్యా శాఖ -4, ఎస్ ఎస్ ఎల్ ఆర్ -16, ఏపీఎస్పీడిసిఎల్ -8, ఏపిఎస్డబ్ల్యుఆర్ఐఈఎస్-7, ఎంప్లాయ్ మెంట్ %డ% ట్రైనింగ్ -1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్-12, దేవాదాయ శాఖ -2, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి -1, పబ్లిక్ హెల్త్ -3, మెడికల్ ఎడ్యుకేషన్ - 1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -3, జిఎస్ డబ్ల్యు ఎస్-2, రిజిస్ట్రేషన్ %డ% స్టాంప్స్ -4, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ - 1, అటవీ శాఖ-2, ఏపి స్టేట్ ఇరిగేశన్-1, కార్మిక శాఖ -1, వికలాంగులువయో వృద్దుల శాఖ -1 వెరసి మొత్తం 299 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నకిలీ ఇంటి పట్టాలు రద్దు చేయాలి...



**హైదరాబాద్ పెన్ పవర్:** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా వెలిసిన పట్టణ శివారు కాలనీలో అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు అందజేయకపోవడంతో నకిలీ పట్టాలకు అడ్డగా మారాయని వాటిని అడ్డుకొని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్( లిబరేషన్) ఎం సిపిఐ (యు )పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, పాతకోట లాజరస్ లు సోమవారం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కర్నూల్ రోడ్డులో గల బైరెడ్డి నగర్ లో కొన్ని ఏళ్లుగా ఇళ్ల స్థలాలకు కేటాయించిన స్థలాలు పేదలు ఆక్రమించుకొని నివాస గృహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అప్పట్లో నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్న కమ్యూనిస్టు సానుభూతిపరులపై కేసులు నమోదు చేసిన ,కోర్టులకు తిప్పడం జరిగింద నీ వారు గుర్తు చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం కోర్టు కేసులు కొట్టివేస్తూ అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అప్పటి తాసిల్దార్ త్రినాథ్ కుమార్ ని జడ్జి ఆదేశించడం జరిగిందన్నారు. కోర్టు తీర్పు ఇచ్చి పదకొండు సంవత్స రాలు అయినా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో. నకిలీ పట్టాలతో కొందరు సొమ్ము చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఉన్నవారికి ప్రభుత్వ ఇంటి పట్టాలు నకిలీవి సృష్టించి ఇస్తున్నారని పేదలకు అన్యాయం చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీలకు ఎమ్మార్వో అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ,పోరాటాలు చేసిన ఫలితం లేకపోయిందని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బైరెడ్డి నగర్ లో గుడిసెలు వేసుకున్న అర్హులైన పేదలకు పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయంపై స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ ను నకిలీ పట్టాల పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇల్లు లేని పేదలకు పక్కా ఇల్లు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు అందే వరకు కమ్యూనిస్టు పార్టీలు చేసే పోరాటాలకు అండగా ఉంటానని చైర్మన్ హామీ ఇవ్వడం జరిగిందని వెంకటేశ్వర్లు లాజరస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (లిబరేషన్ )పార్టీ నాయకురాలు ఎస్ బి బి, కాటే పోగు సామన్న ,రామకృష్ణ, గుడిసె వాసులు శాంతమ్మ ,రోజమ్మ , విశ్రాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.